## నేడు ఉమ్మడి మండలానికి మంత్రి సింగిరెడ్డి

గోపాల్‌పేట, అక్టోబర్ 1: ఉమ్మడి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసేందుకు సోమవారం వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి రానున్నట్లు బీఆర్‌ఎస్ ఉమ్మడి మండలాధ్యక్షుడు గాజుల కోదండం, రఘురామారావు ఆదివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2:45గంటల వరకు గోపాల్‌పేట మండలం, సాయంత్రం 3గంటల నుంచి 6:15గంటల వరకు రేవల్లి మండలంలో మంత్రి పర్యటించనున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు, హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఎంపీటీసీ కుటుంబానికి సింగిరెడ్డి వాసంతి పరామర్శ



ఎంపీటీసీ వాణిని పరామర్శిస్తున్న సింగిరెడ్డి వాసంతి

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 1: మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ వాణి అత్తమ్మ శ్యామ వీరమణి(80) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి ఖిల్లాఘణపురం చేరుకుని వీరమణి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## డబుల్ బెడ్రూం ఇండ్ల పరిశీలన



డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మదనాపురం, అక్టోబర్ 1: మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన 136 డబుల్ బెడ్రూం ఇండ్లను జేసీ తిరుపతిరావు ఆదివారం పరిశీలించారు. ఈనెల 4వ తేదీన డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించేందుకు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు మదనాపురం రానున్న నేపథ్యంలో జేసీ పరిశీలించినట్లు సర్పంచ్ రాంనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రారంభోత్సవ తేదీ నాటికి అన్నిఏర్పాట్లు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేస్తూ సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో డీటీ అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటనారాయణ, జెడ్పీటీసీ కృష్ణయ్య, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రవీందర్‌రెడ్డి, కురుమూర్తి పాలకమండలి సభ్యుడు గోపిస్వామి, బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు రాములు, మాజీ వైస్ ఎంపీపీ శంకర్‌యాదవ్, గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్ యాదవ్, వాసురెడ్డి, మద్దిలేటిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో వనపర్తి విద్యార్థుల ప్రతిభ

వనపర్తి టౌన్, అక్టోబర్ 1: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భగీరథకాలనీలో ఉన్న పీఆర్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కరాటే పోటీల్లో వనపర్తి విద్యార్థులు ప్రతిభ చాటి బంగారు పతకాలు సాధించారు. వనపర్తికి చెందిన విజేత షోటోఖాన్ కరాటే విద్యార్థులు పి.భావనసాయి బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగంలో గ్రాండ్ చాంపియన్‌ను సాధించాడు. కలర్ బెల్ట్ విభాగంలో మధురిమ, అభిలాష్, శ్రీరాం, అవినాష్, నరేశ్, అజయ్, నందిని, వాణి బంగారు పతకాలు, నితిన్ , కౌశిక్, దినేశ్‌కార్తీక్, మేఘనాథ్ వెండి పతకాలు, జగన్, శ్రీను, వాణి, రవీందర్, ఉదయ్, హర్షవర్ధన్, బాలు కాంస్య పతకాలు సాధించారని మాస్టర్ విజయ్ తెలిపారు. బంగారు పతకాలు సాధించిన వారిని పాఠశాల ప్రిన్సిపాల్ రాజవర్ధన్‌రెడ్డి, మాస్టర్ విజయ్‌కుమార్ తదితరులు అభినందించారు.



కరాటేలో ప్రతిభచాటిన వనపర్తి విద్యార్థులు

# అభివృద్ధిని కాంక్షించిబీఆ ర్ఎస్‌లోకి..

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన 100మంది బీజేపీ కార్యకర్తలు

కొత్తకోట, అక్టోబర్ 1: తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులపై ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని వందమంది బీజేపీ నాయకులు ఎమ్మెల్యే ఆల సమక్షంలో పాలెం గ్రామానికి చెందిన మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో గులాబీ గూటికి చేరారు. పాత, కొత్త బేధం లేకుండా వచ్చే ఎన్నికల్లో కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పార్టీలో చేరిన నాయకులు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో పెద్దింటి సత్యనారాయణ, రాములు, అంజి, కురుమన్న, అశోక్‌సాగర్, శేఖర్, విజయ్, ఆంజనేయులు, శ్రీను, కరుణాకర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, కొండారెడ్డి, సలీం తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

## అమరులకు ప్రధాని మోదీ బహిరంగక్షమా పణచెప్పాలి

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, అక్టోబర్ 1: తెలంగాణ అమరుల త్యాగాలతో ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని వాటిని విస్మరించి పార్లమెంట్‌లో ప్రధాని మోదీ విషం కక్కారని, పాలమూరుకు వచ్చేటప్పుడు అమరులకు క్షమాపణ చెప్పి రావాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని చాకలి ఐలమ్మ విగ్రహాన్ని డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రధాని మోదీ ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు అనేక సంస్థలను ధారాదత్తం చేశారని, ఏ ముఖం పెట్టుకొని పాలమూరు గడ్డపై అడుగు పెట్టావని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వారెంటీ లేని పార్టీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారన్నారు. అంతకుముందు పట్టణంలోని ఈనెల 4వ తేదీన మంత్రి హరీశ్‌రావు బహిరంగ సభ వేదికను పరిశీలించారు. కార్యక్రమంలో అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీను, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ

ఆత్మకూరు, అక్టోబర్ 1: మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మిలాదున్‌నబీ వేడుకల్లో భాగంగా పట్టణంలోని ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మసీదుల నుంచి ప్రత్యేక ప్రార్థనల అనంతరం గాంధీచౌక్‌లో కలుసుకొని పురవీధుల గుండా ర్యాలీ ప్రదర్శన సాగించారు. మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరించాలని, జాతీయ జెండాలను చేతబూని జై భారత్ అంటూ నినదించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, ఎస్సై నరేందర్ ర్యాలీలో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువకులు భారీ జెండాలను ప్రదర్శిస్తూ బైక్ ర్యాలీ తీశారు. అనంతరం చిన్నమసీదులో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, మసీదుల నిర్వాహకులు, ప్రతినిధులు, బీఆర్ఎస్‌శ్రేణులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

### కొత్తకోటలో రక్తదాన శిబిరం

కొత్తకోట, అక్టోబర్ 1: మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం టెక్కాలయ దర్గా వద్ద జిల్లా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 52యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అలాగే పట్టణంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్ ఖాజామైనుద్దీన్, రామ్మోహన్‌రెడ్డి, లతీఫ్, గఫార్, సందాని, గనీ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం.. ప్రాణదానం

మదనాపురం, అక్టోబర్ 1: రక్తదానం చేయడంతో మరొకరి ప్రాణాలు కాపాడిన వారమవుతామని సర్పంచ్ శారద పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలోని తిర్మలాయపల్లిలో ఆదివారం సర్పంచ్ సహకారంతో న్యూ లైఫ్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 50మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం సర్పంచ్ రక్తదాతలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సరస్వతి, అంగన్‌వాడీ టీచర్ పద్మ, బీఆర్ఎస్ నాయకులు కృష్ణ, రవికుమార్, అంజి, రాంచందర్ పాల్గొన్నారు.

## 15నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

వనపర్తి టౌన్, అక్టోబర్ 1: జిల్లాకేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఈనెల 15నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు యాదగిరి, అధ్యక్షుడు దేవరాజు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఆదివారం కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కోశాధికారి శివకుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, యువజన నాయకులు వెంకటేశ్, ఉమాపతి, నరేందర్, రవికుమార్, శ్రీను, బాలచంద్రుడు, నవీన్, మంజుల, కిశోర్ ఉన్నారు.

## ప్రశాంతి ప్రతిభ ప్రశంసనీయం

వనపర్తి టౌన్, అక్టోబర్ 1: జిల్లా కేంద్రానికి చెందిన మారం ప్రశాంతి ప్రతిభ ప్రశంసనీయమని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మారం ప్రశాంతిని శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూలు దారాలతో మహిళలు ధరించే క్రోచెట్ పోంచోస్ రూపొందించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుందన్నారు. మహిళలను ప్రోత్సహిస్తే వారు సాధించలేనిది ఏదీలేదని, తనచేతి నైపుణ్యంతో 250మంది గృహిణులతో కలిసి ఆరునెలల వ్యవధిలో మహిళలు ఉపయోగించే 2,719 క్రోచెట్ పోంచోస్ వస్త్రాలను తయారు చేయడం అభినందనీయమన్నారు. విశాఖపట్నంలో మహిళ మనో వికాస సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆమె హాజరై ప్రదర్శించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించారని ఆమెను కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, సాహితీ కళావేదిక నాయకులు చంద్రశేఖర్, రాములు, శ్రీనివాస్, చెన్నపద్మ, సుజాత ఉన్నారు.



ప్రశాంతిని అభినందిస్తున్న సాహితీ కళావేదిక సిబ్బంది

## ప్రగతివైపుపు ల్లగ‌ర్‌చర్ల

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రమేయంతో అభివృద్ధి పరుగులు
- గ్రామంలో చేపట్టిన అభివృద్ధిని వివరించిన ప్రజాప్రతినిధులు

వీపనగండ్ల, అక్టోబర్ 1: మండలంలోని పుల్లగర్‌చర్ల గ్రామం అభివృద్ధి వైపు పురోగతి సాధిస్తుందని సర్పంచ్ ఎద్దుల అరుణమ్మ సంతోషం వ్యక్తం చేశారు. పుల్లగర్‌చర్ల గ్రామకమిటీ వద్ద సురేందర్‌రెడ్డి బృందం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను విలేకరులకు వివరించారు. ఎమ్మెల్యే బీరం ప్రమేయంతో భీమా-ఫేజ్2కు సంబంధించిన సిక్స్‌ఆర్ మైనర్ కాల్వకు 10కిమీ దూరంలో హిటాచీతో మరమ్మతులు చేయించి పూడికతీత పనులు చేయించడంతో బుసిరెడ్డిపల్లి, నాగవరం, శ్రీరంగాపూర్, రంగవరం, పుల్లగర్‌చర్లకు సంబంధించి దాదాపు 12వందల ఎకరాల్లో వేరుశనగ, మినుములు, పెసర్లు, వరి పంటలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు. పుల్లగర్‌చర్లలో 24ఫీట్ల రోడ్లతోపాటు ఇరువైపులా 5ఫీట్ల డ్రైనేజీ, 3ఫీట్లు విద్యుత్ స్తంభాలను కలుపుకొని రోడ్డువిస్తరణ పనుల కోసం రూ.5కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మరో రూ.2.5కోట్ల పనుల కోసం టెండర్ పిలవడంతోపాటు డ్రైనేజీ పనుల కోసం మరో రూ.90లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఇప్పటికే 19మంది రైతుబీమా, 320 మంది ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి అనేక సంక్షేమ పథకాలను అందజేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నర్సింహా, రైతుబంధు సమితి గ్రామాధ్యక్షుడు కోదండంయాదవ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు తిరుపతయ్య, బాలస్వామి, గాలెన్న, భాస్కర్‌రెడ్డి, నర్సింహా, గణేశ్‌యాదవ్, సుభాన్, జానకిరాముడు, బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.



పుల్లగర్‌చర్లలో అభివృద్ధి పనులను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు